# రీసెర్చ్ ల్యాబ్‌లతో విట్ ఒప్పందం

**తాడికొండ:** యూఎస్‌ఏకు చెందిన ఆల్ఫాబీటా ఇన్ కార్పొరేషన్, టాఫ్‌క్విట్ రీసెర్చ్ ల్యాబ్‌లతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు విట్ ఏపీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్.వి.కోటారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికాకు చెందిన ఆల్ఫాబేటా అనేక బ్యాంకులు ఫైనాన్షియల్ సర్వీసెస్ సంస్థలకు ఉత్పత్తులు, సేవలు అందిస్తోందన్నారు. ఫిన్‌టెక్ ద్వారా ఇంతకు ముందెన్నడూ చూడని విధంగా బిజినెస్, ఫైనాన్షియల్ మోడళ్ల మార్పు చెందుతాయని పేర్కొన్నారు. విట్ ఏపీ స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ డాక్టర్ జయవేలు మాట్లాడుతూ ఈ ఒప్పందంతో విద్యార్థులు దేశంలో రెండేళ్లు, యూఎస్‌ఏలో రెండేళ్లు చదువుకుని యూఎస్‌ఏ నుంచి డిగ్రీ పొందవచ్చని సూచించారు. అనంతరం ఆల్ఫాబీటా ఇన్ కార్పొరేషన్ సహ వ్యవస్థాపకుడు, చీఫ్ టెక్నికల్ ఆఫీసర్ శివ విశ్వేశ్వరన్, మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సత్యనారాయణన్ పళనియప్పన్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. విట్ రిజిస్ట్రార్ డాక్టర్ సి.ఎల్.వి.శివకుమార్ పాల్గొన్నారు.




**ఆల్ఫాబీటా ఇన్ కార్పొరేషన్ ప్రతినిధులతో ఎంఓయూ కుదుర్చుకుంటున్న డాక్టర్ కోటారెడ్డి**

సాక్షి గుంటూరు
Thu, 04 March 2021
https://epaper.sakshi.com/c/58844390